## గ్రామ,వార్డు సభలు నిర్వహించాలి

కలెక్టర్ హరిత



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8,10 తేదీలలో జిల్లాలోని 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి సివి ఆనంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు నిర్వహించే గ్రామ సభలు, వార్డు సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, వర్షాల నేపథ్యంలో పారిశుధ్య పనులు చేపడుతూ నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అధికారులు పాల్గొన్నారు.

## కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / జన్నారం :** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కుదిరె వెంకట్ సూచించారు. జన్నారం మండలంలోని టీజీ పల్లె గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఎండల్లో శ్రమిస్తున్న కార్మికులు తగినంత నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. మజ్జిగ ప్యాకెట్లు అందజేసినందుకు కూలీలు సర్పంచ్ వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం సతీష్, రవీందర్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మీ,షాదీముభారక్ పథకం

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ప్రజాపక్షం/కుంటాల :** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారఖ్ పథకాలు ఉన్నాయని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మగలవారం కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 36 మంది , నర్సాపూర్ జి, గ్రామానికి చెందిన 45 మందికి మొత్తం 81 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.విటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జక్కుల గజేందర్ జక్కుల , తహసిద్దార్ కమల్ సింగ్, ఎంపిడిఓ అల్లాడి వనజ, వివిద గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** మహిళలు రవాణా రంగంలోకి అడుగుపెట్టడం ద్వారా మహిళా సాధికరత మరింత బలోపేతం అవుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన (ఏజిఈవై) పథకం కింద మెదక్ మండలం మక్తా భూపతిపూర్ గ్రామానికి చెందిన కే. సంధ్యారాణికి రూ.3.35 లక్షల విలువైన మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. మక్తా భూపతిపూర్ రవాణా సమస్యను గుర్తించి ఆటో మంజూరు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ ఆటోను నడపగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రయాణించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి, డిపిఓ యాదయ్య, ఏపీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో తెలంగాణ అభివృద్ధి చెందింది

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం, త్యాగాల ఫలితంగానే ఆవిర్భవించిదని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభష్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పద్మా దేవేందర్ రెడ్డి జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2009 ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పిందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి చెందిందన్నారు.పార్టీ శ్రేణులతో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు.పార్టీ పట్టణ కన్వీనర్ మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు దీపక్ కుమార్, గంగమని, సీనియర్ నాయకులు సుప్రభాత రావు, కృష్ణ గౌడ్, లింగారెడ్డి, శేఖర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ





**ప్రజాపక్షం /సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి ప థంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అబివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమర వీరుల కుటుంబాను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు తెలంగాణ రాష్ట్ర సాదన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని వారి ఆశయాలను సాదనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం నలుగురు దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లను పంపిణి చేసారు. 768 స్వయవ సేవక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ. 69.19కోట్ల విలువైన చెక్కులను అందజేసారు. అలాగే ట్రాన్స్ జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణి చేసారు. అంతకు ముందు ఐబి వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,అదనపు కలెక్టర్లు సంగీత పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ అంజయ్య, మున్సిపల్ చేర్ పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిదులు ,జిల్లా అదికారులు పోలీసు అదికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమంలో ప్రభుత్వాలు విఫలం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** గత ప్రభుత్వాల పాలనలో, ప్రస్తుత ప్రభుత్వంలో సైతం పేదల సంక్షేమంలో విఫలమవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు ఆరోపించారు. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద సిపిఐ శాఖ కార్యదర్శి పూజారి రామన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రాన్ని సాధించుకున్నా పేదల సంక్షేమం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇప్పించలేదని విమర్శించారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం వంటి స్కీం వర్కర్ల జీవితాల్లో వెలుగులు నింపడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బొడ్డు లచ్చన్న, బూసరాజుల అంజయ్య, గాజుల సంపత్, పుల్ల రమేష్, సర్వ శ్రీనివాస్, గద్దల Rమేష్, మద్దెల సామెలు, కర్రు శ్రీనివాస్, గాండ్ల వేణు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

మంత్రి వివేక్ వెంకటస్వామి

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, కర్మాగారాలు, భూగర్భ గనుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీఓ రమాదేవి తో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అంమరవీరులకు నివాళులర్పించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఆరు దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నేడు దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదృక పాలనకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు రణ మాఫీ, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. జిల్లాలో టీజీ ఐపాస్ ద్వారా వేల కోట్ల పెట్టుబడులు వచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయని చెప్పారు. విద్య, వైద్య, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికరత, అటవీ రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యాక్రమాలకు ప్రజలు, అధికారులు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల కుటుంబాలను మంత్రి వివేక్ సన్మానించారు. ఉత్తమ అవార్డులకు ఎంపికైన డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్సై విఠల్, ఏఎస్ఐ రక్సానా బేగంకు మెడల్ అందించి సత్కరించారు. డిఆర్డిఓ ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు 102 కోట్లు జంబో చెక్కును అలాగే జిల్లాలోని ఐదుగురు మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి మంత్రి అందించారు.జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి వివేక్ సందర్శించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అందరిని అలరించాయి. వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డీఎస్ఓ రాజిరెడ్డి, సుదర్శన్ మూర్తి, ఎమ్మా ర్వో లక్ష్మణ్ కుమార్, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు





**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నగర జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నగర జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించి మాట్లాడారు. ఇళ్ల స్థలాల అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డిని మొదట వినతిపత్రాన్ని అందజేశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తామని హామీనిచ్చారన్నారు. సంబంధిత ఆర్డీఓకు ఫోన్ చేసి తక్షణమే జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ స్థలం ఎక్కడైనా ఉందో చూడాలని ఆదేశించామన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ఇళ్ల స్థలాల అంశంపై క్షుణ్ణంగా చర్చించామన్నారు. త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని నగరంలో ఎక్కడ ఇళ్ల స్థలాలు లేవని అందుకోసం రూరల్‌లోని కేశాపూర్, బర్ధిపూర్ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలముంటే చూడాలని ఆర్డీఓకు ఫోన్ కనుక్కున్నారని వెంటనే స్థలం వివరాలు అందించాలని ఆదేశించారని, అర్హులకు అందేలా చూస్తామని, త్వరలోనే మంచి వార్త వస్తుందని హామీనిచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించినందుకు ప్రెస్‌క్లబ్ తరపున నగర జర్నలిస్టుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో.. జాతీయ జెండాఆవిష్కరణ



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జూన్ 2న 2014లో తెలంగాన రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంతాజోద్దీన్ జాతీయ జెండాను ఎగురవేసారు.తెలంగాణ రాష్ట్ర సాదన కోసం అప్ప టి తెలంగాణ ప్రజలంతా ఏకమై పోరా టం చేసి కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పా టై దాదాపు 12 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి తెలంగాణలో అభివృద్ధి మాత్రము ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడే ఉంది. మారింది ఏందంటే పాలకుల చిర చరాస్థులు ఘనంగా పెరిగాయి. వారు పుష్కలంగా అభివృద్ధి చెందారు.సామాన్య ప్రజలకు ఓరిగింది ఏమి లేదు. ఒక ధశలో రావుల పాలన, మరొక్క దశలో రెడ్డిల పాలన కొనసాగుతుంది. సామాజిక సమ న్యాయం జరగడానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు . సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫి , ఏఐటియుసీ మండల కార్యదర్శి శంకరప్ప, ఎండి ముస్తాఫ, వెంకట్, యాకుబ్ అలీ , గౌస్ ,పూలమ్మ, రాజమ్మ, సరస్వతి, బిపాషా , లక్ష్మి ,శివలీలా పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజలకు నాణ్యమైన,పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాద్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి చేరేలా సిబ్బంది అంకిత భావంతొ పని చేయాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్లు సంగీత,పాండు, జిల్లా అదికారులు ఆర్‌డిఓ ఆయా శాఖల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడేళ్ళ బాలుడు కిడ్నాప్

సమాచారం ఉంటే తెలపాలని తమిళనాడు సిబిసిఐడి

**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** తమిళనాడు రాష్ట్ర వెల్లూరు జిల్లాలో జరిగిన ఒక బాలుడి కిడ్నాప్ కేసుకు సంబందిచి తెలంగాణ వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని వెల్లూరు సిబిసిఐడి పోలీసులు తెలంగాణ సమాచార శాఖ సహాయాన్ని కోరారు. మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు వెల్లూరు సిబిసిఐడి ఇన్స్‌పెక్టర్ ఎస్.విజయయ్ ఈ అధికాక ప్రకటనను విడుదల చేశారు. వెల్లూరు క్రైమ్ నంబర్ 02/2023 కేసు వివరాల ప్రకారం 2022 నవంబర్ 13 న మూడున్నర సంవత్సరాల వయసున్న ఆర్ సశ్వంత్ రాజేశ్ అనే చిన్నారిని డి.రాజేశ్ కుమార్ అనే వ్యక్తి అపహరించాడు. ప్రస్తుతం ఆ బాలుడి వయసు 7 సంవత్సరాలు, ఈ అపహరణపై సిబీసిఐడి తీవ్రంగా దర్యాప్తు చేస్తోంది. సమాచారం న్నవారు సిబిసిఐడి దర్యాప్తు అధికారి ఇన్స్‌పెక్టర్ ఎస్ విజయ్‌ను 9498105739 నెంబల్‌లో గానీ, లేదా ల్యాండ్‌లైన్ నెంబర్ 0416 2263834 ద్వారా గానీ సంప్రదించవచ్చు అలాగే కుటుంబ సభ్యులను 9865868988, 8330943925, 967713687 నెంబర్లలో లేదా భార్య సూర్యను 6374927726 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించయి సమాచారం అందించాలని అభ్యర్థించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి జా తీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై తన ప్రసంగం ద్వారా తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, రాకేష్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయిచైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, భుజంగరావు, డీఎఫ్ఓ సిద్ధార్థ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, వివిధ శాఖల అధికారులు, పురప్రముఖులు పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింభించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యశాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమశాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. చిన్నారులు చూడచక్కని అభినయంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర బాలికలు బతుకమ్మ గేయంపై నృత్యం ప్రదర్శించగా, బాలభవన్ చిన్నారులు పచ్చదనం ప్రాముఖ్యతను చాటుతూ పచ్చని చెట్టునురా నేను అనే గేయంపై ప్రదర్శననిచ్చారు. బాలబాలికలు, చిన్నారులు ప్రదర్శించిన కర్రసాము ప్రదర్శన ద్వా రా ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించారు. చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ వారికి జ్ఞాపికలు బహుకరించారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన గృహనిర్మాణ, ఆర్టీసీ సంస్థలకు బహుమతులు దక్కాయి. కాగా జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో సంతోషం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



**ప్రజాపక్షం/ పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పలు గ్రామల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు. గుప సుమిల, చెగురి స్వరూప, అల్లాదుర్గం ప్రమీల, పేగుడ మల్లమ్మ, తలారి సాయమ్మ, చాకలి నర్సమ్మ, పుట్ట సుగుణ, గాజుల వాణి తదితర లబ్దిదారుల నూతన గృహాల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ప్రవేశించి ప్రత్యేక పూజల్లో పాల్గొని లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకార్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. లబ్దిదారులు తమ సొంత ఇంటిలో ఆనందంగా గృహ ప్రవేశం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ది అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండలంలోని సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర పనుల ప్రతిపాదనలు సమర్పించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్ష జరిపారు. దేవాదాయ, నీటిపారుదల శాఖల ఆధ్వర్యంలో సవరించిన ప్రతిపాదనలను బుధవారంలోగా పంపించాలని, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి తదితర శాఖల ద్వారా కూడా రెండు రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా త్రివేణి సంగమ ప్రాంతమైన కందకుర్తి ప్రాంతానికి పుణ్యస్నానాల చరించేందుకు ఉండేలా చూడాలన్నారు.

